క్లుప్తంగా

నేడు చందోలులో వై ఏపీ నీడ్స్ జగన్

పిట్టలవానిపాలెం: మండలంలోని చందోలు గ్రామంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు చందోలు-1 గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొంటారని తెలిపారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

రేపల్లె: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసరం సమావేశం బుధవరాం నిర్వహించనున్నట్లు కమిషనర్ విజయసారథి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి చైర్‌పర్సన్ కట్టా మంగ అధ్యక్షత వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులపై శ్రద్ధ వహించాలి

వేమూరు: ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి జె.మోహనరావు కోరారు. తహసీల్దారు కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డబల్ ఓట్లు ఉన్న వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో దొప్పలపూడి జ్యోతిబాబు, చందోలు బాబూరావు, మైనేని మురళీ పాల్గొన్నారు.

వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్‌గా దాసరి



బాపట్ల: బాపట్ల జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్‌గా దాసరి ఇమ్మానియేల్ నియమితులయ్యారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఇమ్మానియేల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని వినియోగదారుల చట్టాన్ని విస్తృతంగా ప్రచారాన్ని కల్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఈబీ విలియమ్స్, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు కట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డిసెంబర్ 11,12 తేదీల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు

బాపట్ల అర్బన్: పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు డిసెంబరు 11, 12 తేదీల్లో ప్రభుత్వ పాఠశాలలు స్కూల్, మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించాలని డీఈఓ పి.వి.జె.రామారావు తెలిపారు. విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణపై మంగళవారం డీవైఈవోలు, ఎంఈఓలు, మండల సైన్స్ అధికారులతో సరస్వతి స్మారక బాలికోన్నత పాఠశాల ఆవరణలో డీఈఓ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఏడు అంశాలపై పోటీలుంటాయన్నారు. 25 మండలాల్లో ప్రథమస్థానం పొందిన ప్రాజెక్టులను ఎంపికచేసి జిల్లాస్థాయి ప్రదర్శన ఏర్పాటుచేస్తున్నామన్నారు. వీటిలో ప్రతిభ కనబరచిన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పోటీపడతాయన్నారు. అలాగే కౌశల్ 2023 ప్రతిభా పోటీలు 13, 14 తేదీల్లో పాఠశాల స్థాయిలో జరపాలని, అందుకు ప్రధానోపాధ్యాయులు, కౌశల్ కో ఆర్డినేటర్‌లు చర్యలు తీసుకోవాలని సూచించారు. 3వ తేదీ జరిగే ఎన్ఎంఎంఎస్ పరీక్షల నిర్వహణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్‌లు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో క్షేత్ర స్థాయిలో నమోదుపై శ్రద్ధ వహించాలని అన్నారు. సమావేశంలో చీరాల డీవైఈవో ఆర్.శ్రీనివాసులు, డీఎస్‌వో మహమ్మద్ సాదిక్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

నేడు 2 కే రన్

బాపట్ల: ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలో 2 కే రన్ బుధవారం నిర్వహించనున్నట్లు డీఆర్వో పి.వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఉదయం 9.30గంటలకు బాపట్ల ము న్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి ప్రా రంభమయ్యే 2కే రన్ గడియార స్తంభం మీదుగా సాగుతుందని వివరించారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంని చేసుకుందాం

ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే కోన రఘుపతి కోరారు. మండల పరిధిలోని దమ్మనవారిపాలెం గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ సీపీ జెండా, గ్రామ సచివాలయంలో వెల్‌ఫేర్ బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో చదువులకు అరకొరగా నిధులు కేటాయించే వారని ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ రూ.13వేల కోట్లు చదువుల కోసం ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మన రాష్ట్రంలోని పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదివి ఎక్కడైనా ఎవరితోనైనా పోటీ పడే విధంగా నేర్పిస్తున్నారని తెలిపారు. జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవటం వలన పేదలు అభివృద్ధి చెందుతారని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జి.వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వై.ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు కె.వరప్రసాద్, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, మునిచంద్రారెడ్డి, భావన్నారాయణ, పెద్ద శ్రీనివాసరెడ్డి, తాజుద్దీన్, జయభారత్‌రెడ్డి జగ్గయ్య పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు పెరిగేలా వైఎస్ జగన్ పాలన

అల్లూరు(పిట్టలవానిపాలెం): అన్ని రంగాల్లోనూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. పిట్టలవానిపాలెం మండలం అల్లూరులో మంగళవారం గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మంతెన గంగరాజు, ఉప్పు చెంచులక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కత్తి కుమారి, వాలి కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వి.లీలా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు డి. సీతారామరాజు, సీహెచ్ కృపానందం, మాజీ సర్పంచి బి.ప్రకాశరావు, లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వాలి శివారెడ్డి, పార్టీ నాయకులు మండే విజయ్‌కుమార్, గోపి, దేవేంద్రరాజు, శ్యామల నాగిరెడ్డి, కోటేశ్వరరావు, సుబ్బారావు, ప్రసన్నరాజు ఉన్నారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత వైఎస్ జగన్‌దే

వెల్లటూరు(భట్టిప్రోలు): పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దుక్కుతోందని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉదయభాస్కరి పేర్కొన్నారు. భట్టిప్రోలు-2 సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కూడలిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో నవరత్నాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఈ సచివాలయం పరిధిలో నవరత్నాల్లో భాగంగా డీబీటీ, నాన్ డీబీటీ కింద లబ్ధిదారులకు రూ.47 కోట్లు సంక్షేమ లబ్ధి పొందినట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు ధారావత్ కుమారిబాయి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, ఈఓపీఆర్డీ టి.ఉషారాణి, పార్టీ నాయకులు దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజీ, గురిందపల్లి సునీల్, సీహెచ్ ప్రభాకరరావు, కొండరావు, నున్నం ఆనంద్, దారవత్ కృష్ణనాయక్, బి.బుజ్జి నాయక్, కె.శంకర్ నాయక్, డి.స్వామి నాయక్, బి.రాజా నాయక్, కె.గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి ఎ.రామ్‌కుమార్ పాల్గొన్నారు.

పెదపులివర్రులో..

పెదపులివర్రు(భట్టిప్రోలు): రాష్ట్రంలో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి పేర్కొన్నారు. పెదపులివర్రులోజగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దశాబ్దాల తరబడి పరిష్కారానికి నోచుకోని పంట భూములకు పట్టాలు ఇచ్చేందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజి పాల్గొన్నారు.

చదలవాడలో..

చదలవాడ(వేమూరు): అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎంపీపీ యల్లమాటి మోహన్ అన్నారు. గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు తీరు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి దాసరి రమేష్, పార్టీ మండల అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు, బొల్లిముంత శ్రీనివాసరావు(కెప్టెన్), కొక్కిలగడ్డ రూపస్ పాల్, కసుకుర్తి దాసు, బొల్లిముంత శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిలుమూరులో..

కొల్లూరు: అర్హులైన లబ్ధిదారులకు జగనన్న పాలనలోనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు అన్నారు. మంగళవారం మండలంలోని చిలుమూరు సచివాలయం వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ చిలుమూరు సచివాలయం పరిధిలో రూ.22.27 కోట్ల విలువైన సంక్షేమ పథకాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు అమిరిశెట్టి శ్రీధర్, వైస్ సర్పంచి పరుచూరి మహాలక్ష్మి , ఎంపీడీఓ ఐ.సత్యనారాయణరావు, ఈఓపీఆర్‌డీ సీహెచ్. రవిబాబు, సచివాలయ కన్వీనర్‌లు నెహ్రూ, గోపి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న లక్ష్యం..

రేపల్లె రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు అన్నారు. మండలంలోని కారుమూరు గ్రామం సచివాలయ కేంద్ర ఆవరణలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్నాలను ప్రవేశపెట్టి నూరుశాతం అమలు చేసినట్లు చెప్పారు. కారుమూరులోనే రూ.30.67 కోట్లు లబ్ది వివిధ పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొందారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మండలి అంజయ్య, సర్పంచి జి.రమాదేవి, వైఎస్సార్ సీపీ గ్రామ ఇన్‌చార్జి జి.శ్రీహరి, నాయకులు బొర్రా శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ కాగితాల కృష్ణకిషోర్, రామాయణం రత్తయ్య, ఎంపీడీఓ శివపార్వతి, ఈఓపీఆర్డీ మల్లికార్జునరావు పాల్గొన్నారు.



దమ్మనవారిపాలెం సచివాలయంలో వెల్‌ఫేర్ బోర్డ్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోన రఘుపతి



వెల్లటూరు సచివాలయంలో బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లలిత కుమారి, జెడ్పీటీసీ



చదలవాడలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పార్టీ నాయకులు



పెదపులివర్రులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు



చిలుమూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నేడు కోనేటిపురంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

భట్టిప్రోలు: మండలంలోని కోనేటిపురం సచివాలయంలో బుధవారం సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి మోర్ల వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీలు కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, పాల్గొంటారని చెప్పారు.

మహాత్మ జ్యోతిరావ్‌పూలేకు ఘన నివాళి



భట్టిప్రోలు: మహిళా అక్షరాస్యతకు ప్రాధాన్యం ఇచ్చిన ఘనత మహాత్మ జ్యోతిరావ్‌పూలేకు దక్కుతుందని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి పేర్కొన్నారు. జ్యోతిరావ్‌పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పూలే ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు, ఈఓపీఆర్డీ టి.ఉషారాణి, సూపరింటెండెంట్ సీహెచ్ జలజ, హౌసింగ్ ఏఈ రావూరి సౌమ్య, దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజీ పాల్గొన్నారు.

రేపల్లె పట్టణంలో..

రేపల్లె రూరల్: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు పూలే అని జైభీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దోవా రమేష్‌రాంజీ అన్నారు. పట్టణంలోని జైభీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రా బాబూరావు, ఎస్.వెంకటరావు, జి.మాథ్యు, జె.ఏసుబాబు, కరిముల్లా, రాంబాబు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

బాపట్ల: మండలంలోని చల్లా రామయ్యకాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. చల్లా రామయ్యకాలనీలో రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ కాలనీలో ఏర్పాటు చేసి పదేళ్ల పూర్తికావటం విశేషమన్నారు. కాలనీలో తాగునీటి సౌకర్యం కూడా కల్పిస్తానని కోన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, చల్లా రామయ్య, చేజర్ల నారాయణరెడ్డి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సనాతన ధర్మానికి మించిన ధర్మంలేదు

నరేంద్ర రామానుజ దాస స్వామీజీ

రేపల్లె: సనాతన ధర్మానికి మించిన ధర్మంలేదని, హిందూ ధర్మం విశ్వజనీనమని, ప్రపంచశాంతి కోరుకుంటుందని శరణాగతి గోష్టి పీఠాధిపతి నరేంద్ర రామనుజ దాస స్వామీజీ అన్నారు. హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పత్తిపాటి సీతారామయోగిని కల్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామాయణ, మహాభారతం , వేదాలు ఉపనిషత్తులు మన ధర్మానికి మార్గదర్శకాలన్నారు. గుంటూరు విభాగ్ ప్రముఖ్ పోలగంగు శ్రీనివాసరావు మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, మత్స్యకార వాడల్లో 820 దేవాలయాలు నిర్మాణం చేస్తూ సామూహిక హారతులు. హిందూ సమ్మేళనాలు, భజన కార్యక్రమాలు, ఇంటింటి ధర్మ ప్రచారంతో హిందూ ధర్మ రక్షణకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ రేపల్లె సబ్ డివిజన్ కన్వీనర్ యడ్లపల్లి శివ నాగమల్లేశ్వరరావు, జిల్లా సహా కన్వీనర్ బండారు జ్వాల నరసింహం, జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి, సహ కన్వీనర్ లంకా కృష్ణకుమారి, సబ్ డివిజన్ కన్వీనర్ క్రాప రవికుమార్, పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, కన్వీనర్లు పొన్నపల్లి సత్యనారాయణ, వేల్పూరి శ్రీనివాస్, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీ కృష్ణ, వరికూటి శివ గోపి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శరణాగతి గోష్టి పీఠాధిపతి నరేంద్ర రామనుజ దాస స్వామీజీ

గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

కర్లపాలెం: పేరలి సమీపంలోని పాగురు(కాలువ) వద్ద గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ ఎం.శివయ్య మంగళవారం తెలిపారు. పంచాయతీ పరిధిలోని అడవిలో ఉన్న పాగురు వద్ద గుర్తు తెలియని సుమారు 30 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుని మృతదేహం ఉన్నట్లు పశువుల కాపరులు ఇచ్చిన సమాచారం మేరకు పేరలి వీఆర్వో ఎ.శివారెడ్డి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు. మృతదేహం గుర్తు పట్టలేని విధంగా ఉందని మృతుని కుడి చేతిమీద హృదయం ఆకారంలో పచ్చబొట్టు ఉందని వివరించారు.

డిసెంబర్ 3న యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు



రేపల్లె: యూటీఎఫ్ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్(ఎంసీఏ) హాలులో డిసెంబర్ 3వ తేదీన స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు జే వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎంసీఏ హాలు ఆవరణలో యూటీఎఫ్ సభ్యులతో కలిసి స్వర్ణోత్సవ వేడుకల వాల్‌పోస్టర్‌ను మంగళవారం విడుదల చేసి మాట్లాడారు. వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యుడు కేఎస్ లక్ష్మణరావులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంవీబీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ బాపయ్య, యూటీఎఫ్ నాయకులు కె.సాయిప్రసాద్, సుబ్రహ్మణ్యం, కేపీ నాయుడు, రవీంద్ర పాల్గొన్నారు.

దేవాలయాల్లో ధూపదీపనైవేద్యానికి ప్రభుత్వం అనుమతి

మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి

బాపట్ల: రాష్ట్రంలోని దేవాలయాల్లో ధూపదీపనైవేద్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుమతి ఇస్తూ జీఓ విడుదల చేయటం హర్షణీయమని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం బాపట్లలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాదె మాట్లాడారు. నైవేద్యం కూడా పెట్టే స్థితిలో లేని దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ధూపదీప నైవేద్యానికి నిధులు విడుదల చేశారని చెప్పారు. దేవదాయశాఖ మంత్రిగా ఉన్న తాను బాపట్ల నియోజకవర్గంలో 33 దేవాలయాలు ఈ స్కీములోకి వచ్చే విధంగా చూశానని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకా ఈస్కీములో నుంచి బాపట్ల నియోజకవర్గంలోని దేవాలయాలకు నిధులు విడుదల చేయటం నిలుపుదల చేశారని ఆరోపించారు. తాను ఈవిషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలసి వినతి పత్రం ఇవ్వగా ఈనెల 23వ తేదీ వాటికి నిధులు ఇవ్వాలని జీఓ ఇవ్వటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గాదె తనయుడు గాదె మధుసూదనరెడ్డి, నాయకులు అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, గిరిజారాణి, జి.విజయ్‌కుమార్, శేఖర్, చింతా కిషోర్ ఉన్నారు.


పోలీసులకు వైద్య పరీక్షలు

తెనాలిరూరల్: తెనాలి సబ్‌డివిజన్లోని పోలీసు సిబ్బందికి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బి.జనార్ధనరావు పర్యవేక్షణలో గుంటూరు రమేష్ హాస్పిటల్స్ సహకారంతో పోలీసులకు పరీక్షలు చేశారు. డాక్టర్ మానస వైద్య పరీక్షలు చేశారు. విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడితో ఉండే పోలీస్ సిబ్బందికి ఇటువంటి వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించడం అవసరమని డీఎస్పీ జనార్ధనరావు అన్నారు. కార్యక్రమంలో పలు పోలీస్ స్టేషన్ల సీఐలు చంద్రశేఖర్, వెంకట్రావు, రమేష్ బాబు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మీదేవి

బాపట్ల: ఆరోగ్య పరిరక్షణకు, మానసిక వికాసానికి యువతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ వర్క్‌తోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర్భాగ, అనుబంధ అంతర్ కళాశాలల క్రీడలు, ఆటలు, విభాగాలలో ప్రథమ దశ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని, పావురాలను, బెలూన్లను ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని, మనో నిబ్బరాన్ని పెంచుకోవడానికి, పోటీతత్వంతో ఎదగడానికి క్రీడలు, ఆటలు అత్యుత్తమ మార్గాలని సూచించారు. మానవ సంబంధాల మెరుగుదలకు అవకాశాన్ని కల్పిస్తాయనున్నారు. పోటీలలో గెలిచినా, ఓడినా సమంగా తీసుకోవాలని, తదుపరి గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. విభేదాల జోలికి పోకుండా ఉల్లాసంగా ఆడాలని సూచించారు. విద్యార్థుల మధ్య చెలరేగే సంఘర్షణలను సైతం క్రీడల్లో కలిసి మెలసి పాల్గొనడం ద్వారా నిరోధించవచ్చన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలకు క్రీడలకు సంబంధించిన వసతుల మెరుగుపరుస్తామని తెలిపారు. బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ మాట్లాడుతూ వ్యవసాయ ఆవశ్యకతను, ప్రాముఖ్యతను కొనియాడారు. దేశ ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతున్న రైతులను, శాస్త్రవేత్తలను, విద్యార్థులను అభినందించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తూ మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలలో 18 కళాశాలలకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని, వారికి అన్ని వసతులు కల్పించామని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం లాక్‌డౌన్ సంవత్సరాన్ని మినహాయించి వరుసగా ఆరుసార్లు ఈ క్రీడలను నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులు ఈ క్రీడల్లో చురుకుగా పాల్గొని విశ్వవిద్యాలయానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సభకు అధ్యక్షత వహించిన డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ పి.సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రత్యేక అతిథి రిజిస్ట్రార్ డాక్టర్ జి. రామారావు, గౌరవ అతిథిగా వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. స్మిత్, డాక్టర్ ఎన్టీఆర్ కాలేజీ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ వై. రాధ, విశ్వవిద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రవికాంత్‌రెడ్డి, ఆఫీసర్ ఇన్‌చార్జి ఆఫ్ స్టూడెంట్ యాక్టివిటీస్ డాక్టర్ టి.వి.శ్రీధర్ పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మీదేవి